


చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోదీ


# జర్నలిస్ట్ వార్త

TELTEL/2023/87607

తెలుగు దిన పత్రిక

అనుక్షణం ప్రజల పక్షం...



WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 1 సంచిక - 331 మంగళవారం 7 జనవరి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# మల్లన్న ఆలయ గోపురానికి పై భాగంలో రంగులు



## ఖర్చులపై ఆరా తీస్తే వివరణ ఇవ్వరు?

- మల్లన్న ఆదాయాన్ని మింగేస్తున్నది మరెవరో కాదు
- దేవాలయ నిర్వాహకులే అన్న అనుమానాలు ప్రచారం అవుతున్నాయి.
- నేడు దేవాలయ ఆవరణంలో సమీక్ష సమావేశం
- దాదాపుగా అన్ని శాఖల అధికారులు హాజరయ్యే అవకాశం
- ప్రయాణించేది మేము కానప్పుడు అలసట మాకెందుకు అన్నట్లేనా?
- ఈసారైనా ఆదాయంతో పాటు ఖర్చుల వివరాలు వెల్లడించే అవకాశం ఉంటుందా?

**ఐనవోలు/జనవరి 6,(జర్నలిస్ట్ వార్త):** ఐనవోలు మండలంలోని మల్లన్న స్వామి దేవాలయం ఆవరణంలో నేడు సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం. ఇదేం విచిత్రమో ప్రతీ జాతరకు డిసెంబర్ నెలలోనే సమీక్ష సమావేశం ముందస్తుగా నిర్వహించేవారు. ఈసారి జాతరకు కేవలం 6 రోజులు ముందే సమావేశం నిర్వహిస్తున్నారు.

ఇలా సమయం దగ్గర పడ్డ సమయంలో సమీక్ష నిర్వహిస్తే ఎవరిని నిందించే అవకాశం లేకుండా ఇలాంటి నిర్ణయాలకు పూనుకున్నారని ఆలయ సమీపంలో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దాదాపుగా ఈ సమావేశానికి అన్ని శాఖలకు సంబంధిత అధికారులు హాజరయ్యే అవకాశం ఉంటుంది. ప్రతి ఏటా ఇలా సమీక్ష నిర్వహించి, ఆయా శాఖలకు సంబంధిత బాధ్యతలను నిర్వర్తిస్తామని హామీలు ఇచ్చి తిరిగి వెళ్ళిపోతుంటారు. గతంలో మాదిరిగానే పెద్ద మొత్తంలో జాతరకు అయ్యే ఖర్చుల వివరాలు వచ్చిన ప్రజాప్రతినిధుల ముందు దేవాలయ కార్య నిర్వహణ అధికారి అద్దంకి నాగేశ్వర్ రావు ప్రవేశపెడుతూ ఉంటారు. దీంతోపాటు దేవాలయానికి సంబంధించిన అవసరాల నిమిత్తం మరికొన్ని ప్రతిపాదనలు ఉన్నతాధికారులతో పాటు ప్రజాప్రతినిధుల ముందు ప్రవేశపెడతారు. ప్రవేశపెట్టిన వాటిని పరిశీలించి ప్రజాప్రతినిధులు హామీలు ఇచ్చి, ఉన్నతాధికారులు కార్యచరణ నిర్వహించే విధంగా బాధ్యతలు చేపడతామని చెప్పి వెళ్ళిపోతారు. ప్రయాణం చేసేది మేము కానప్పుడు అలసట మాకెందుకు? అన్న చందంగా అధికారులు, ప్రజాప్రతినిధుల తీరు తయారైందని భావించాలి. ప్రతి ఏటా కోట్ల రూపాయల ఆదాయాన్ని తీసుకువచ్చే మల్లన్న దేవాలయంపై



ఇంత చిన్నచూపు ఎందుకు? ప్రతి 3 నెలలకు ఒకసారి దేవాలయము ఉండి లెక్కిస్తారు. ఇచ్చిన లెక్కలు పూర్తి ఆదాయాన్ని కలిపి పదేపదే కోటి రూపాయల లెక్కను చూపిస్తూ ఉంటారు. అందులో ఏ సందర్భంలో ఏ ఆదాయం వచ్చింది? ఎందుకు కాంపిటీషన్ లేకుండా పోయింది? ప్రతి ఏటా వచ్చిన ఆదాయంతో పోల్చి, తక్కువగా వచ్చిన ఆదాయాన్ని ప్రశ్నించకపోవడం. వచ్చిన దారిలో వెళ్లిపోవడం కారణంగా ఎక్కడ ఆరోపణలు అక్కడే ఉండిపోయాయి. ప్రస్తుతం ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా వేసిన టెండర్ల వివరణ మాత్రమే బహిర్గతం చేస్తున్నారు. దేవాలయానికి పై భాగంలో కొంతమేర రంగులు, చలువ పందిళ్ళు వేసి, ఇలా అనేక రకాల ఖర్చులను చూపెడుతూ మల్లన్న సొమ్మును సమ్మక్క సారక్క ఫలహారం వలె పని చేసుకుంటున్నారు అన్న ఆరోపణలు ఆలయ సమీపంలో ప్రచారంలో ఉన్నాయి. భక్తులు కోరిన కోర్కెలు తీర్చే అభయము ఇచ్చే మల్లన్న స్వామి ఆదాయానికి గండి పడుతుంది. భక్తుల కోరికలు తీర్చే స్వామివారి ఆదాయాన్ని ఆయనే కాపాడుకోలేని పరిస్థితి ఆలయ ప్రాంగణంలో దాపురించిందని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. దాదాపుగా మల్లన్న స్వామి ఆలయంలో ఆయనకు వచ్చే ఆదాయానికి మించిన ఆదాయం నిర్వాహకులు మింగేస్తున్నారని విమర్శలతో కూడిన ప్రచారం జరుగుతుంది. అందుకు నిదర్శనంగా ఖర్చుల వివరాలు పై ఎవరు ఆరా తీసినప్పటికీ నేరుగా సమాధానం ఇచ్చిన సందర్భాలు లేకపోయాయి. ఆదాయపు వివరాలు ఇచ్చిన అధికారులు ఖర్చుల వివరాలు అడిగితే ఎందుకు ఇవ్వలేకపోతున్నారన్న విషయమై మరిన్ని అనుమానాలకు దారితీస్తోంది. మరి ఇలాంటి సందర్భాలపై సమీక్ష సమావేశానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు కావచ్చు, వివిధ శాఖల ఉన్నతాధికారులు కావచ్చు వివరంగా ఎందుకు చర్చించడం లేదని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులతో పాటు స్పెషల్ గా వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ఆయన నియోజకవర్గ సమీపంలో జరుగుతున్న వ్యవహారాలపై పట్టింపు చేయాలి. ప్రజల్లో వస్తున్న అనుమానాలకు సమాధానమిచ్చే విధంగా దేవాలయ ఆదాయంతో పాటు ఖర్చుల వివరాలు అనా పైసతో సహా లెక్కలు ప్రజల ముందే తేల్చి చెప్పాలని స్థానికులు కోరుతున్నారు. సంవత్సరాల తరబడి దేవాలయంలో తిష్ట వేసుకున్న ఉద్యోగులు తమ ఇష్టానికి వ్యవహరిస్తున్న తీరుపై స్థానికులతో పాటు పలువురు భక్తులు మండిపడుతున్నారు. సంవత్సరాలుగా ఉద్యోగులుగా వ్యవహరిస్తున్న వారి చేతులతో చేసిన అభివృద్ధి ఇప్పటివరకు ఏమీ లేదన్న ఆరోపణ జరుగుతున్నప్పుడు వారు మాత్రం చేసిన ప్రత్యేకత ఏముందని ప్రశ్నిస్తున్నారు. ఇలా ఆరోపణల అల్లికతో కొనసాగుతున్న జాతర సమీక్ష సమావేశంలో పూర్తి స్పష్టత ఇవ్వనున్నారా? ఎప్పటిలాగే సమావేశం ముగించుకొని వెళ్ళిపోతారా? వేచి చూడాల్సిందే మరి..

# రాష్ట్రంలో ఆర్టీసీని అభివృద్ధిలో తెచ్చాం

- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- హనుమకొండ లో ఎలక్ట్రికల్ బస్సులను ప్రారంభించిన మంత్రులు పొన్నం ప్రభాకర్,



2లో.

# నూతన సంవత్సర క్యాలెండర్

## ఆవిష్కరించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**వర్ధన్నపేట, జనవరి 6,(జర్నలిస్ట్ వార్త):** గత రెండు సంవత్సరాల కాలం నుంచి ప్రజల మన్ననలు పొందుతూ, సామాజిక బాధ్యతను స్మరించుకుంటూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్ట్ వార్త దినపత్రిక క్యాలెండర్ సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆవిష్కరించారు. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో నిర్మితమైన సిసి రోడ్డు ప్రారంభించడానికి వచ్చిన ఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామీణ స్థాయి ప్రజా ప్రతినిధులతో పాటు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి తక్కువ సమయంలోనే ప్రజా అభిప్రాయాలు, ఆదర అభిమానాలను పొందుతూ, నిజాయితీగల వార్త కథనాలను ప్రచురితం చేస్తూ మన్ననలు పొందుతున్న జర్నలిస్ట్ వార్త దినపత్రిక మరింత ఆధార అభిమానాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన కేయూ హెచ్ ఓడి డాక్టర్ సంకినేని వెంకట్

కాకతీయ యూనివర్సిటీ పరిపాలన విభాగం హెచ్ ఓడి డాక్టర్ సంకినేని వెంకట్ జర్నలిస్ట్ వార్త దినపత్రిక 2025 నూతన క్యాలెండర్ సోమవారం కేయూ క్యాంపస్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో నూతనంగా రెండు సంవత్సరాల క్రితమే పేపర్ ఏర్పరచికుని, సమాజంలో గౌరవించబడే విధంగా ఖచ్చితమైన వార్త కథనాలను ప్రచురితం చేస్తూ, అతి తక్కువ సమయంలో ప్రజల మన్ననలు పొందు ముందుకు వెళుతున్న జర్నలిస్ట్ వార్త దినపత్రికకు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాగే ప్రజల ప్రోత్సాహంతో దినదినాభివృద్ధి చెందుతూ జర్నలిస్ట్ వార్త పేపర్ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.



# ట్రాఫిక్ అవేర్నెస్ తో ప్రాణాలను కాపాడొచ్చు

## - రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

### - హనుమకొండలో ట్రాఫిక్ అవేర్నెస్ చిల్డ్రన్ పార్క్ కు శంకుస్థాపన చేసిన మంత్రులు

హనుమకొండ/జనవరి,(జర్నలిస్ట్ వార్త): ట్రాఫిక్ అవగాహన గురించి ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని, ట్రాఫిక్ అవేర్నెస్ తో మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడవచ్చునని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం హనుమకొండ అశోక కూడలి సమీపంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ట్రాఫిక్ అవగాహనపై చిల్డ్రన్ పార్క్కు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రత ఉత్సవాలు గతంలో వారం రోజుల పాటు మాత్రమే ఉండేవని, ఇప్పుడు నెలరోజులపాటు రోడ్డు భద్రత ఉత్సవాలను నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు రోడ్డు భద్రత పట్ల నెలరోజులపాటు పోలీస్, విద్యా, రవాణా, ఆర్ అండ్ బి, అగ్నిమాపక శాఖల సమన్వయంతో రోడ్డు భద్రత సంబంధించిన వివిధ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రతిరోజు రోడ్డు ప్రమాదాల కారణంగా 20 మంది వరకు మరణిస్తున్నారని గణాంకాలు చెబుతున్నాయని, రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు ఆయా ప్రాంతాల్లో రోడ్డు భద్రతకు సంబంధించి వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు యూనిసెఫ్



మార్గదర్శకాల మేరకు ప్రతి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ట్రాఫిక్ అవేర్నెస్ పార్కులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నెలరోజులపాటు ట్రాఫిక్ అవేర్నెస్ కల్పిస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరిలో మార్పు రావాలని, లేదంటే చట్టం అమలు చేయడం ద్వారా మార్పు జరుగుతుందన్నారు. రోడ్డు భద్రతా నియమాలను ఉల్లంఘించినట్లయితే లైసెన్సులను రద్దు చేయడంతో పాటు కఠిన శిక్షలను అమలు చేస్తామన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రభుత్వం కఠిన చట్టాలను తీసుకురాబోతుందన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వాహనదారు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రతిరోజు రోడ్డు ప్రమాదాలలో 20 మంది పైచిలుకు చనిపోవడమే కాకుండా అంగవైకల్యం బారిన పడుతున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు సంపాదనపై ఆలోచనతో నిత్యం ఆరాట పడుతూ పరధ్యానం, నిర్లక్ష్య డ్రైవింగ్ తో ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇందుకు ఉదాహరణగా ఖమ్మం జిల్లా వైరాలో జరిగిన ఘటనను వివరిస్తూ.. ఒక తండ్రి తన ఇద్దరు పిల్లలను ద్విచక్ర వాహనంపై పాఠశాల నుండి ఇంటికి తీసుకు వెళ్తున్న క్రమంలో మొబైల్ ఫోన్ మాట్లాడుతూ ఆగి ఉన్న కారును ఢీకొట్టగా ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న తండ్రీ కొడుకు మరణించారని, వారి కూతురు ప్రమాదం కారణంగా మంచానికే పరిమితమై తీరని విషాదం ఆ కుటుంబంలో నెలకొందని అన్నారు. రోడ్డు ప్రమాదాల బారిన ఏ ఒక్కరు కూడా పడొద్దని, రోడ్డుపై ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా, రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. ఇంటికి వెళ్ళాక రోడ్డు భద్రత సంబంధించిన అంశాలను కుటుంబ సభ్యులకు వివరించాలని సూచించారు. నెల రోజులపాటు రోడ్డు భద్రత నియమావళికి సంబంధించి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యావరణ, అటవీ,



దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు చాలా బాగున్నాయని, రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వాటి ద్వారా చాటి చెప్పారని అన్నారు. హెల్మెట్ ధరించడం ద్వారా రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ప్రాణాలను కాపాడుకోవచ్చునని పేర్కొన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం ద్వారా చాలామంది వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. ద్విచక్ర వాహనం నడిపే వారితో పాటు వెనక కూర్చున్న వారు కూడా హెల్మెట్ ధరించాలని కోరారు. ట్రిపుల్ రైడింగ్ చేయకుండా చూసుకోవాలన్నారు. ప్రమాదాల కారణంగా మరణించిన వారి కుటుంబాల్లో తీరని విషాదం అలుముకుంటుందని పేర్కొన్నారు. ప్రతి వాహనం వెనకాల రేడియం స్టిక్కర్ ను వేసుకున్నట్లయితే వెనకాల వచ్చే వాహనదారులకు ముందు వెళ్లే వాహనం కనిపిస్తుందన్నారు. రవాణా శాఖ వారు ప్రతి వాహనానికి రేడియం స్టిక్కర్ ఉండే విధంగా చూడాలన్నారు. రోడ్డుపై ప్రయాణించేటప్పుడు మన ప్రాణమే కాకుండా ఎదుటివారి ప్రాణాలను కూడా ఆలోచించి డ్రైవింగ్ చేయాలన్నారు. రవాణా, అగ్నిమాపక, పోలీస్ శాఖల వారు ఎన్ సిసి కేడేట్ల సేవలను వినియోగించుకుని రోడ్డు భద్రతకు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలకు సంబంధించిన అంశాలపై అవగాహన పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతయాన్నారు. ఈ నెల రోజులు రవాణా శాఖ సహకారంతో రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తామన్నారు. అనంతరం ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద, రవాణా శాఖ కమిషనర్ సురేంద్రమోహన్, ఇతర అధికారులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

---

# రాష్ట్రంలో ఆర్టీసీని అభివృద్ధిలో తెచ్చాం

## - రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

### - హనుమకొండ లో ఎలక్ట్రికల్ బస్సులను ప్రారంభించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ



హనుమకొండ/జనవరి 6,(జర్నలిస్ట్ వార్త): రాష్ట్రంలో ఆర్టీసీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం హనుమకొండ హయాగ్రీవా చారి మైదానంలో వరంగల్ రీజియన్ కు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 50 ఎలక్ట్రికల్ బస్సులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తదితరులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్టీసీని దండగగా మార్చే ప్రయత్నం చేసిందని, కానీ తమ ప్రభుత్వం ఆర్టీసీని పండగ వాతావరణం లోకి తీసుకువచ్చిందన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కారుణ్య నియామకాలను చేపట్టిందన్నారు. కొత్తగా 3000 మందిని నియామకాల ద్వారా ఆర్టీసీ లో ఉద్యోగాలను ప్రభుత్వం కల్పించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా 1000 బస్సులను కొనుగోలు చేసిందని పేర్కొన్నారు. పర్యావరణహిత మైన ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసిందన్నారు. తొలి దశలో ఎలక్ట్రిక్ బస్సులను జిల్లా కేంద్రాల నుండి హైదరాబాద్ కు నడిపిస్తుందన్నారు. హనుమకొండ జిల్లాకు 112 ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వం కేటాయించిందని, మొదటి విడతలో 50 బస్సులను వరంగల్ రీజియన్కు కేటాయించిందన్నారు. సంక్రాంతి పండుగకు మరో 30 బస్సులను ప్రభుత్వం కేటాయించనుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటివరకు 127 కోట్ల మంది మహిళలు రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా ప్రయాణించినట్లు చెప్పారు. దీనివల్ల 4,500 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందన్నారు. జిల్లాలో ఎలక్ట్రికల్ బస్సుల నిర్వహణ నిమిత్తం చార్జింగ్ స్టేషనులకు 10 కోట్ల రూపాయలను ఖర్చు చేయనుందని తెలిపారు. ఆర్టీసీని గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం చేయగా ఇందిరమ్మ ప్రభుత్వం ప్రగతి పథంలోకి తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తుందన్నారు. భవిష్యత్తులో ఆర్టీసీకి మరిన్ని మంచి రోజులు రానున్నాయి అన్నారు.

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీని గత ప్రభుత్వం ప్రైవేట్ పరం చేసేందుకు ప్రయత్నించిందని పేర్కొన్నారు. తప్పని పరిస్థితుల్లో అప్పటి ప్రభుత్వం యూటర్న్ తీసుకుందన్నారు. సంక్రాంతి నాటికి ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఇచ్చిన వాగ్దానాలతో పాటు ప్రజల సంక్షేమం అభివృద్ధి దృష్ట్యా అనేక పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. హాస్టల్స్ విద్యార్థులకు 40 శాతం మెస్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఆర్టీసీని దండగ అని గత ప్రభుత్వం అంటే, తమ ప్రభుత్వం పండగగా మార్చిందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్సు అందిస్తుందన్నారు. ప్రతి సంవత్సరం నాలుగు లక్షల ఇళ్లను కట్టిస్తామన్నారు. మొత్తం 20 లక్షల ఇళ్లను తమ ప్రభుత్వం కట్టించేందుకు కృషి చేస్తామన్నారు. గత ప్రభుత్వం కట్టకుండా అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. ధరణిని ప్రక్షాళన చేసి రెవెన్యూలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చామని చెప్పారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దాన ప్రకారం రైతు భరోసా ఇస్తామని, పేదోడి అవసరాలను గుర్తించి వారి అవసరాలను నెరవేరుస్తామన్నారు. సాగు చేసే వ్యవసాయ భూమికి రైతు భరోసాను అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు సౌకర్యాన్ని కోట్లాదిమంది మహిళలు సద్వినియోగం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. వైద్య సేవల నిమిత్తం హైదరాబాద్ మహానగరానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా వెళ్లి వస్తున్నారని అన్నారు. పుణ్యక్షేత్రాలను కూడా మహిళలు ఉచితంగా దర్శించుకోగలుగు తున్నారని పేర్కొన్నారు. ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ఉండడంతో గతంలో కంటే దేవాలయాల ఆదాయం మరింత పెరిగిందన్నారు. రాష్ట్రంలోని కోట్లాది మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం ఉపయోగపడుతుండగా ప్రభుత్వమే ఆ ఖర్చును భరిస్తుందన్నారు.

### వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

ఆర్టీసీ బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. వరంగల్ నగరానికి మంచి రోజులు



వచ్చాయని పేర్కొన్నారు. ప్రభుత్వం నగరాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 125 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారని అన్నారు. ఈ పథకం ద్వారా మహిళల్లో సామాజిక అభ్యున్నతి కలిగిందన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రం నుండి 112 ఎలక్ట్రికల్ బస్సులు నడవనున్నాయని పేర్కొన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ వర్ధన్నపేట నుండి ఎలక్ట్రికల్ బస్సులను నడపాలని సూచించారు.

ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన అనంతరం బస్సులో హనుమకొండ అశోక కూడలి సమీపంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ కు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావిణ్య, డాక్టర్ సత్య శారద, ఆర్టీసీ, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.



# కల్లూరు లో రైతుల నిరసన

## -రైతులకు ఇచ్చిన హామీలు పూర్తి స్థాయిలో అమలు చేయాలి

### -మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్



కల్లూరు టౌన్ /జనవరి 6(జర్నలిస్ట్ వార్త):
కల్లూరు లో రైతులు నిరసన చేపట్టారు.రైతన్నలకు ఇచ్చిన హామీలు పూర్తి స్థాయిలో అమలు చేయాలని మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్ అన్నారు. సోమవారం కల్లూరు పట్టణం మెయిన్ సెంటర్ లో డా,బి. అర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట.
బి అర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నాయకత్వం లో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో రైతు భరోసా 15 వేలు, రైతు రుణమాఫీ 2 లక్షలు పూర్తి స్థాయిలో అమలు చేయాలంటూ రైతులు, బి అర్ ఎస్ నాయకులు ప్లే కార్డు లు చేత భూని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు.బి అర్ ఎస్ మండల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏ హామీలతో రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిందో ఆయా హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వారు చేసే పథకాలు అమలు కంటి తుడుపు చర్యలే తప్ప, రైతులకు, సామాన్య ప్రజలకు గానీ పూర్తి స్థాయిలో అందటం లేదని అందుకు ఉదాహరణలే రైతు ఋణ మాఫీ 2 లక్షలు, రైతు భరోసా రూపాయలు 15000,రైతు కూలీలకు 12 వేలు, ప్రతి మహిళలకు 2500 వంటి పథకాలు నేటికీ పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడమేననీ అన్నారు.మాటలగారడీలతోఅరచేతిలో వైకుంఠం చూపించిన చందంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందనీ విమర్శించారు. ప్రభుత్వానికి ఏమాత్రం చిత్త శుద్ది ఉన్నా ఇచ్చిన హామీలన్ని తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో.
మాజీ ఎంపీపీ బీరవల్లి రఘు, రై.స.స. మండల మాజీ కన్వీనర్ , సీనియర్ నాయకులు డా, లక్కినేని రఘు, మాజీ సొసైటీ చైర్మన్ పెద్దబోయిన మల్లేశ్వర రావు, మార్కెట్ మాజి వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, మండల యూత్ అద్యక్షులు పెడకంటి రామకృష్ణ, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ కమ్లి, సీనియర్ నాయకులు మేకల కృష్ణ, మచ్చా హనుమంతరావు, కొరకొప్పు ప్రసాద్, సరాబు వేంకటేశ్వర రావు, ఉబ్బన వెంకటరత్నం, మైనార్టీ సెల్ మండల అద్యక్షులు సయ్యద్ రావూఫ్, వల్లభనేని రవి, అజ్మీరా జమలయ్య, మాజీ సర్పంచ్ లు రావి సూర్య నారాయణ, భానోత్ కృష్ణ, గంగవరపు వెంకటేశ్వరరావు, అంకిరెడ్డి అనూష వెంకట రెడ్డి, బుర్రి నరసింహారావు, శీలం పుల్లారెడ్డి , నందిగాం ప్రసాద్, కుక్కా ఆంజారావు, కువ్వారపు విజయారావు, మోదుగు వీరయ్య , మార్కెట్ మాజీ డైరెక్టర్ లు కట్టా అల్లప్ప, కొంగల లెహం , మొర్తాల పిచ్చిరెడ్డి, వార్డు సభ్యులు కొత్తపల్లి వేంకటేశ్వర్లు, దార్ల నరసింహారావు, ఖమ్మంపాటి రమేష్, పాలడుగు శంకర్ రావు, ఎస్టీ సెల్ నాయకులు భానోత్ లక్ష్మణ్ నాయక్, వాసిని నారాయణ రావు, భానోత్ కృష్ణ, ఎనుమల రాంబాబు, బోల్లం వెంకటేశ్వర్లు,బి.బంతిరామ్, సిరసాని రాజు,ఖమ్మంపాటి నాగేశ్వర రావు,బాలస్వామి, యాకోబు, పట్టణ,గ్రామ శాఖల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా గజ్జ పూజ మహోత్సవం



**నల్లగొండ జనవరి06 ( జర్నలిస్టు వార్త):** మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక 25 వ వార్డు కృష్ణ కాలనీలో కోలాటం మాస్టర్ దైద నాగరాజు ఆధ్వర్యంలో ఆదివారం కృష్ణ కాలనీకి చెందిన 50 మంది మహిళలు గత రెండు నెలలుగా కోలాటం శిక్షణ పొందుతూ కాలనీలో గజ్జ పూజ మహోత్సవాన్ని వైభవంగా జరుపుకున్నారు. జానకిరామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రాచీన కలలు కనుమరుగైతున్న తరుణంలో మాస్టర్ నాగరాజు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను చేపడుతూ టీం లీడర్లు కవిత దివ్య తదితరులు కలిసి కాలనీకి చెందిన ఇంతమంది మహిళలను ఒక్కచోట చేర్చి సుమారు 60 రోజుల పాటు క్రమశిక్షణతో అందరూ కలిసికట్టుగా శిక్షణ పొంది మహా అద్భుతంగా ప్రదర్శించారు. కృష్ణా కాలనీ మహిళలు చేసే భక్తి ప్రదర్శన లపై హర్షం వ్యక్తం చేశారు. భక్తికోసం నా వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు.శివకుమార్ ఈ కార్యక్రమానికి సహకరించిన నాగార్జున రవి మత్తు నాయక్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బెజ్జం సాయి నంద్యాల కృపాకర్ రెడ్డి వాస్తు మల్లారెడ్డి నాణిక్య నాయక్ లావణ్య అంజలి పద్మ హరిత హరిప్రియ కోలాటం మహిళలు 25 వ వార్డు కౌన్సిలర్ వంగాల నిరంజన్ రెడ్డి వార్డ్ ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి గుడిపాటి నవీన్ పాల్గొన్నారు.

# మైసమ్మ కుంట తండా కు నీటి కష్టాలు తీర్చిన ధనావత్ భాస్కర్ నాయక్



నల్లగొండ/ జనవరి06(జర్నలిస్ట్ వార్త) మిర్యాలగూడ మండలం మైసమ్మ కుంట తండా లో చేతి పంపు( బోరింగు) మూడు నాలుగు సంవత్సరాల నుండి పనిచేయపోగా వాళ్లు చాలా దూరం నుండి బిందెలతో మంచినీళ్లు మోసకొస్తున్నారు. తండావాసుల నీటి కష్టాలను అర్థం చేసుకున్న యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు ధనావత్ భాస్కర్ నాయక్ ఆదివారం తన సొంత ఖర్చులతో రిపేర్ చేయించి తండావాసులకు అందించారు. అనంతరం భాస్కర్ నాయక్ మాట్లాడుతూ కార్యకర్తలకు నాయకులకు తండా ప్రజలకు తను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ధనావత్ భాస్కర్ నాయక్, హుస్సేన్ నాయక్, బానావత్ యాదగిరి, ధనవత్ రాజాలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం



రాయపర్తి/జనవరి 06(జర్నలిస్ట్ వార్త): రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హ్యామ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తూ, దారిద్రా రేఖకు దిగివనున్న కుటుంబాలను గుర్తిస్తూ అర్హులైన లబ్ధిదారులందరికీ ఈ నెల 26 నా కొత్త తెల్ల రేషన్ కార్డ్ లు,అన్నదాతలో ఆర్థిక అభివృద్ధియే లక్ష్యంగా భూమిని సాగు చేసే ప్రతి రైతన్నకు ఎకరాకు రూ,,12000 వేల రైతు భరోసా ప్రకటించడం హర్షణీయం అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రైతులకు అధిక ప్రాధాన్యతని, దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనీదే అని అన్నారు, పదేళ్ల విధ్వంస బి ఆర్ ఎస్ పాలనా నుండి రాష్ట్ర వికాసం వైపు పయనిస్తుందని, గడిచిన పదేళ్లలో, గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యం అని, తెల్ల రేషన్ కోసం ప్రజలు ఏళ్ల తరబడి ఎదురు చూశారని, కానీ ప్రజా ప్రభుత్వంలో ఆ పరిస్థితి లేదన్నారు,ఎన్నికలలో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేస్తూ,ప్రజా శ్రేయస్సు కోరే ప్రభుత్వంగా ప్రజా ప్రభుత్వం పేరు గాంచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాలకుర్తి సోమనాద ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు, మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్, మరియు కిసాన్ సేల్ అధ్యక్షులు, రైతు సంఘాల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రియాంక గాంధీ ,పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన రమేశ్ వెంటనే క్షమాపణ చెప్పాలి

తల్లాడ/జనవరి06(జర్నలిస్ట్ వార్త): కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ,పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన రమేష్ బిదూడి ప్రచారంలో వెంటనే క్షమాపణ చెప్పాలని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాప సుధాకర్ ,డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత నియోజకవర్గంలోని అన్ని రహదారులను ప్రియాంక గాంధీ బుగ్గల్లా తీర్చి దిద్దుతాం అని బిజెపి నేత వ్యాఖ్యానించారు. ఆయన చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని క్షమాపణలు చెప్పాలని లేని పక్షంలో ఆందోళన చేస్తామని ఆయన తెలిపారు. బిజెపి నాయకులు మహిళలను కించపరడం అలవాటుగా మారిందని ఆయన విమర్శించారు.ఈ కార్యక్రమం లో నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# రైతు భరోసా పేరుతో రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



రాయపర్తి/జనవరి 06(జర్నలిస్ట్ వార్త):
రైతు భరోసా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని బిఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు.రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసానికి నిరసనగా సోమవారం మండల కేంద్రంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి పై బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రైతు భరోసా 15000 రూపాయలు ఇస్తా అని ఇప్పుడు 12000 రూపాయలు ఇస్తా అని రైతులను మోసం చేస్తుందని అన్నారు.రైతులను ఆర్దికంగా బలోపేతం చేయడానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబంధు పథకాన్ని పెట్టారని అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా 15000 రూపాయలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మాజీ రైతు బందు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్,మండల పార్టీ సహాయ కార్యదర్శి ధౌడిశెట్టి రామారావు,మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,కోలను పల్లి సొసైటీ వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల రంగా రెడ్డి, బిల్లా వెంకట్ రెడ్డి,రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, పాక్స్ డైరెక్టర్ గబ్బేట యాకయ్య,మాజీ సర్పంచ్ లు కొదటి దయాకర్, భద్రు నాయక్, సుధాకర్ రెడ్డి, జగన్, దేదావత్ వెంకన్న, మండల పార్టీ ముఖ్య నాయకులు పరుపాటి రవీందర్ రెడ్డి, కంది ప్రభాకర్, భాషబోయిన సుధాకర్, పున్నమయ్య, చిప్ప శ్రీనివాస్, ఊళ్లేంగాల సుధాకర్, ఎల్లస్వామి, చందు నాయక్, జగన్, రవి నాయక్, మైస వెంకటేశం, కుందూరు యాదగిరి రెడ్డి, ఉబ్బని సింహాద్రి, ఐత రవి, శ్రీనివాస్,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫైనల్ ఓటర్ జాబితా విడుదలపై సమీక్ష

## - ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ అయేషా మశ్రాత్ ఖానం ఐఏఎస్



వరంగల్/జనవరి 6,(జర్నలిస్ట్ వార్త): జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం హైద్రాబాదు నుండి ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ అయేషా మశ్రాత్ ఖానం ఐఏఎస్ వరంగల్ నర్సంపేట,వర్ధన్నపేట నియోజక వర్గాల ఇఆర్వోలతో వర్చువల్ గా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఫైనల్ ఓటర్ జాబితా విడుదల చేసిన తీరుపై సమీక్ష చర్చించారు.జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం స్పెషల్ సమ్మరి రివిజన్ ఫైనల్ పబ్లికేషన్ లో భాగంగా పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, డిఆర్వో విజయలక్ష్మి పాల్గొని ఫైనల్ ఓటర్ జాబితా సిడీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఫైనల్ ఎలక్ట్రోరల్ రోల్ 6.01.2025 వరకు తుది ఫైనల్ ఓటరు జాబితా మొత్తం సంఖ్య 772824, ఫాం 6 ద్వారా నూతనంగా చేర్చబడిన ఓటర్లు సంఖ్య 3778 కాగా,ఫాం 7 ద్వారా తొలగించిన ఓటర్లు సంఖ్య 2092 ఉన్నాయని ఈ సందర్భంగా వెల్లడించారు. వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులకు ఎస్ ఎస్ ఆర్ ఫైనల్ సిడిని అందించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ విశ్వప్రసాద్, కాంగ్రెస్ నుండి టి.రవీందర్ రావు, బిజెపి ఏ.రజనీష్, నిశాంత్, ఏఐఎంఐఎం నుండి సయ్యద్ ఫైజుల్లా, వైయస్సార్సీపీ నుండి రజినీకాంత్, బీఎస్పీ నుండి నాగరాజు, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# ముత్యాలమ్మ తల్లి గుడికి మైక్ సెట్ వితరణ

తల్లాడ/జనవరి06(జర్నలిస్ట్ వార్త):తల్లాడ మండలం లక్ష్మీ నగర్ గ్రామంలో వేంచేసియున్న ముత్యాలమ్మ తల్లి దేవాలయానికి క్లబ్ అధ్యక్షులు బెల్లంకొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో దాతలు సెక్రటరీ కటికి వెంకటేశ్వర్లు ట్రెజరర్ శీలం వెంకటరెడ్డి ముత్యాలమ్మ తల్లి గుడి కమిటీ సభ్యులకు మైక్ సెట్ ను సోమవారం అందజేశారు ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ ఈ దేవాలయం లో చాలా మహిమగల తల్లి కొలువై ఉన్నదని ఇటువంటి గుడికి మా క్లబ్ సెక్రటరీ కటిక వెంకటేశ్వర్లు ట్రెజరర్ శీలం వెంకటరెడ్డి చాలా మంచి మనసుతో మైక్ సెట్ ను ఇవ్వడం సంతోషంగా ఉందని వారికి ఆయురారోగ్యాలతో వ్యాపార వృద్ధి కలగాలని అమ్మవారి ఆశీస్సులు ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల సర్వే పురోగతి, భద్రకాళి చెరువు పూడికతీత అభివృద్ధి అంశాలపై సమీక్ష

## - వరంగల్ ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




హనుమకొండ/జనవరి 6,(జర్నలిస్ట్ వార్త): హనుమకొండ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, దొంతి మాధవరెడ్డి, కె ఆర్ నాగరాజ్, యాశస్విని రెడ్డి, హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతమ్, హనుమకొండ వరంగల్ జిల్లా కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, కుడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి జి డబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేలతో కలిసి హనుమకొండ వరంగల్ జిల్లాలలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పురోగతి, భద్రకాళి చెరువు పూడికతీత అభివృద్ధి తదితర అంశాలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కులంకషంగా సమర్థ నిర్వహణకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన తర్వాత వరంగల్ పట్టణం వరంగల్ ప్రాముఖ్యతను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి హైదరాబాద్ తర్వాత హైదరాబాద్కు సమానంగా పాత వరంగల్ పట్టణాన్ని అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి ఆలోచనని, దానికి అనుగుణంగా మొదటి సంవత్సరం పూర్తి కాకముందే సీఎం రెండు పర్యాయాలు వరంగల్ పట్టణానికి వచ్చారని మొదటిసారి పర్యటన సందర్భంగా చేయాల్సిన అభివృద్ధి పై స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించి అభిప్రాయాలను తీసుకొని ఎయిర్పోర్ట్, వరంగల్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇన్నర్, అవుటర్ రింగ్ రోడ్, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రిగా తనకు బాధ్యతలు అప్పగించారని. రెండో పర్యాయం వచ్చినప్పుడు అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారని, 6 వేల కు పైగా వరదలాగా నిధులు మంజూరు చేశారని అన్నారు. 2041 మాస్టర్ ప్లాన్ మంజూరు చేయడం జరిగిందన్నారు భద్రకాళి చెరువు పూడికతీత, వివిధ అభివృద్ధి, మౌలిక వసతులు కల్పన టెండర్లు పిలిచామని అన్నారు. హైదరాబాదులో లాగా వరంగల్ లో కూడా కొన్ని ఎలక్ట్రికల్ బస్సులు ఈరోజు లాంచనంగా ప్రారంభించుకున్నామని, సంక్రాంతిలోపు రెండో విడతలో మరికొన్ని ఎలక్ట్రికల్ బస్సులు ఇవ్వబోతున్నట్లు తెలిపారు. దేశంలో టిజిఆర్టీసీని మోడల్ గా తీర్చిదిద్దే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆ శాఖను మంత్రి పొన్నం ప్రభాకర్ ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. గృహ నిర్మాణశాఖ సంబంధించి 2004 నుండి 2014 వరకు 25 లక్షల ఇల్లు కట్టించిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వాన్నిదని అన్నారు. గత ప్రభుత్వం గత 10 ఏళ్లలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇస్తామని కలలు కలలుగానే ఉంచిందన్నారు. ఇళ్ల నిర్మాణం చేసి మొండిగా వదిలేసిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం లో ఈ సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్లు, ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున మంజూరు చేస్తూ, 4 సంవత్సరాల లో 80 లక్షల ఇళ్ల నిర్మించే లక్ష్యం గా ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న పేదోడి కల నెరవేర్చాలని దృఢ సంకల్పం తో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకెళ్తున్నదని అన్నారు. జనవరి 31 లోగా అత్యంత పారదర్శకంగా అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామన్నారు. దరఖాస్తు చేసుకున్న ఏ ఒక్క పేదవాడు కూడా అభద్రతకు లోను కావద్దని, రాజకీయాలకతీతంగా నీరుపేదలకు అందిస్తామన్నారు.. ఇందిరమ్మ ఇళ్లకు దరకాస్తూ చేసుకొని అర్హులైన వారు సంబంధిత ఎం పి డి ఓ కార్యాలయంలో ఆఫ్ లైన్లో దరకాస్తూ చేసుకోవాలని, అధికారులు యాప్ లో నమోదు చేస్తారని అన్నారు. గత ప్రభుత్వం మొండి గోడలతో వదిలేసిన 1.5 లక్షల ఇళ్ల పూర్తి చేస్తామన్నారు. ప్రజా పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా 80 లక్షల మంది ఇందిరమ్మ ఇళ్ల కొరకు దరఖాస్తు చేసుకోగా , ఇంటింటికి సర్వే నిర్వహించి ఇప్పటికే 65 లక్షల మంది వివరాలు ఆప్ ద్వారా సేకరించామని తెలిపారు. గతంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లను అర్హులకు కేటాయించి తలుపులు, మరమ్మతులకు అయిన ఖర్చు చెల్లిస్తామన్నారు. దేశంలోనే ఎక్కడ లేని విదంగా25 లక్షల 65 వేల మంది రైతులకు రూ 22 వేల కోట్ల 2 లక్షల లోపు రుణమాఫీ చేశామని అన్నారు. రైతు భరోసా విషయంలో రాష్ట్రవ్యాప్తంగా కమిటీ పర్యటించి రైతుల నుండి అభిప్రాయాలు సేకరించామని తెలిపారు. భారత రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జనవరి 26వ తేదీ నుండి వ్యవసాయ యోగ్యత గల భూమికి ప్రతి సంవత్సరం ఎకరాకు రైతు భరోసా క్రింద 12 వేల రూపాయలు అందిస్తామన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా భూమిలేని పేద వ్యవసాయ కూలీలకు రూ 12 వేలు చెల్లిస్తామని అన్నారు. వరి పండించే రైతులకు భరోసా కల్పించే విషయంలో సన్న వడ్లకు 500 రూపాయల బోనస్సు ప్రభుత్వం ఇస్తుందన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల లో కేవలం 108 వేల రేషన్ కార్డులు మంజూరు చేసి కొన్ని తొలగించిందని అన్నారు. జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డుల కొరకు దరకాస్తూ లు స్వీకరిస్తామని అన్నారు.

# గురు గోబిద్ సింగ్ మహారాజ్ నగరకీర్తన వేడుకల్లో ఏమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి




హనుమకొండ/జనవరి 6,(జర్నలిస్ట్ వార్త):
గురు గోవింద్ సింగ్ జీ సిక్కు సమాజానికి అండగా నిలబడి కనీస హక్కులకు పోరాడారని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ నానాక్ నగర్ గురుద్వార్ ప్రబంధక్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గురు గోవింద్ సింగ్ జీ మహారాజ్ 358వ, పుట్టిన రోజు వేడుకల్లో ఎమ్మెల్యే నాయిని ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సిక్కుమత చరిత్రలో తొలిసారిగా ఖల్సా యోధుల సంఘాన్ని ఏర్పాటు చేసి, సిక్కుమత అభ్యున్నతికి పాటుపడ్డారని ఆయన అన్నారు. నాటి పాలకుల క్రూరత్వం నుంచి సిక్కు జాతిని రక్షించుకుని, వారి ప్రాథమిక హక్కుల కోసం పోరాడి యోధుడిగా ఎదిగిన మహనీయులు గురు గోవింద్ సింగ్ జీ అని కొనియాడారు. అనంతరం సిక్కు మత ఆచార పద్దతిలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, సిక్కు మత గురువులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రదేశాలు సందర్శించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్/జనవరి 6,(జర్నలిస్ట్ వార్త): పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశానుసారం సోమవారం జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ కోడేరు మండల పరిధిలో పర్యవేక్షించారు. అధికారి కల్వరాల నరసింహ మల్లేశ్వరం ఐల్యాండ్, అమరగిరి ఐల్యాండ్, సోమశిల గ్రామాలలో కలెక్టర్ పర్యటించారు. మంత్రి జూపల్లి కృషితో కృష్ణానది తీర గ్రామాలను పర్యాటకంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, కొల్లాపూర్ మండల ఎమ్మార్వో, పెంట్లవెల్లి మండల ఎమ్మార్వో, ఇతరాత్ర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాలల పురోభివృద్ధిలో విద్యార్థుల తల్లిదండ్రులు భాగస్వాములు కావాలి

## - మంత్రి జూపల్లి కృష్ణారావు - పాఠశాల భవనాలను ప్రారంభించిన మంత్రి






కొల్లాపూర్, జనవరి 6,(జర్నలిస్ట్ వార్త): పిల్లలకు కుటుంబమే మొదటి బడి, తల్లిదండ్రులే తొలి గురువులు, వారి పాత్రే పిల్లల అభ్యాసానికి కీలకమని, అందుకే తల్లిదండ్రులు తమ పిల్లల విద్యా కార్యకలాపాల్లో పాల్గొనాలని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం సింగోటంలో రూ. 40 లక్షల ప్రత్యేక అభివృద్ధి నిధులతో ఆధునీకరించిన ప్రాథమిక, జడ్పీహెచ్ఎస్ భవనాలను పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థుల భవిష్యత్ కోసం అనే కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ముఖాముఖి నిర్వహించారు. పిల్లల ఉన్నత చదువులు, వారి భవిష్యత్ కోసం ప్రభుత్వం పరంగా చేయాల్సింది ఎంటీ?, మీరేం చేయాలో సలహాలు, సూచనలు ఇవ్వాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. విద్యార్థుతో మంత్రి ముచ్చటించారు. త్రిభుజ, వృత్త వైశాల్యాన్ని ఎట్లా కొలుస్తారని విద్యార్థులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లో నాణ్యమైన విద్యా బోధన అందిస్తామని, ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించి మౌలిక వసతులతో వీటిని తీర్చిదిద్దుతామని అన్నారు. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహిస్తామని చెప్పారు. తల్లిదండ్రుల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చాలనే లక్ష్యంతో సీయం రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో రూ. 10 కోట్ల ప్రత్యేక అభివృద్ధి నిధుల్లో రూ. 8 కోట్లు విద్యాభివృద్ధికే కేటాయించినట్లు చెప్పారు. సంస్కృతి ద్వంసమైంది. ప్రస్తుత సమాజంలో ఎన్నో పెడధోరణులను చూస్తున్నామని, వీటన్నింటికి ప్రధాన కారణమని మన సంస్కృతి ద్వంసం కావడం, విలువలు నశించడమే అని అన్నారు. భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలు చాలా గొప్పవని, చదువుతో పాటు విద్యార్థులకు సంస్కారం, నడవడిక కూడా నేర్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అందరి ఆలోచన ధోరణులు మారాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని ఉద్ఘాటించారు. సమయపాలన, సరియైన ప్రణాళికలతో చదువుల్లో విద్యార్థులు రాణించాలని సూచించారు. సాంకేతికతను సక్రమ పద్ధతిలో వినియోగించుకోవాలని కోరారు.
వారి వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారు.

# మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం




నాగర్ కర్నూల్/జనవరి 6,(జర్నలిస్ట్ వార్త): కోడేరు మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో ఈ నెల 6 నుంచి ఫిబ్రవరి 28 వరకు మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరించబడనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రాఘవేంద్ర సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్య సంవత్సరానికి గాను 6 నుంచి 10వ తరగతుల ప్రవేశల కొరకే దరఖాస్తు చేసుకోవాలానుకునే ఆసక్తిగల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని అయన సూచించారు.

# పర్యాటక ప్రదేశాలు సందర్శించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్/జనవరి 6,(జర్నలిస్ట్ వార్త): పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశానుసారం సోమవారం జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ కోడేరు మండల పరిధిలో పర్యవేక్షించారు. అధికారి కల్వరాల నరసింహ మల్లేశ్వరం ఐల్యాండ్, అమరగిరి ఐల్యాండ్, సోమశిల గ్రామాలలో కలెక్టర్ పర్యటించారు. మంత్రి జూపల్లి కృషితో కృష్ణానది తీర గ్రామాలను పర్యాటకంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, కొల్లాపూర్ మండల ఎమ్మార్వో, పెంట్లవెల్లి మండల ఎమ్మార్వో, ఇతరాత్ర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# చర్లపల్లి రైల్వే టెర్మినల్ను వర్చువల్గా ప్రారంభించిన ప్రధాని మోదీ

## ప్రారంభోత్సవ కార్యక్రమంలో వర్చువల్గా పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి



జనవరి 6 (జర్నలిస్ట్ వార్త):
ప్రధాని నరేంద్రమోదీ హైదరాబాద్లోని చర్లపల్లి రైల్వే టెర్మినల్ను వర్చువల్గా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా వర్చువల్గా పాల్గొన్నారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు.రూ.413 కోట్లతో అత్యాధునిక సాంకేతికత, సౌకర్యాలతో నిర్మించిన ఈ టెర్మినల్ను గత ఏడాది డిసెంబర్ 28న ప్రారంభించాల్సి ఉంది. కానీ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి కారణంగా వాయిదా పడింది.టెర్మినల్ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ... కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. మెట్రో నెట్ వర్క్ వెయ్యి కిలోమీటర్లకు పైగా విస్తరించినట్లు చెప్పారు. తెలంగాణ, జమ్ము కశ్మీర్, ఒడిశాలలో కొత్త కనెక్టివిటీకి ఏర్పాట్లు జరిగాయన్నారు.చర్లపల్లి టెర్మినల్ ద్వారా సికింద్రాబాద్, కాచిగూడ స్టేషన్లపై ఒత్తిడి తగ్గుతుందన్నారు. దేశవ్యాప్తంగా హైస్పీడ్ రైళ్ల కోసం డిమాండ్ పెరుగుతోందని తెలిపారు. వందేభారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లను అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. దశాబ్ద కాలంలో రైల్వే కొత్త రూపు సంతరించుకుందన్నారు. రైల్వేల ఆధునికీకరణ దేశం ముఖచిత్రాన్ని మార్చిందని వ్యాఖ్యానించారు.ఒక్కో అడుగు వేసుకుంటూ దేశంలో కొత్త పుంతలు తొక్కిస్తున్నామన్నారు. రైల్వే రంగంలో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఆధునికీకరణతో పాటు ప్రయాణికులకు సౌకర్యాలు మెరుగుపరుస్తున్నామన్నారు. దేశంలోని అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేలా కృషి చేస్తున్నట్లు చెప్పారు. వందే భారత్ రైళ్లలో స్లీపర్ వంటి సౌకర్యాలు కల్పించనున్నట్లు చెప్పారు.

జర్నలిస్ట్
TELTEL/2023/87607
అనుక్షణం ప్రజల పక్షం... తెలుగు దిన పత్రిక
మంగళవారం 7 జనవరి 2025

# పార్వతి దేవిగా కాజల్ అగర్వాల్..

## 'కన్నప్ప' నుంచి ఫస్ట్ లుక్ రిలీజ్

మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. విష్ణు సరసన ప్రీతి ముకుందన్ కథానాయికగా నటిస్తుంది. హిస్టారికల్ కం మైథాలాజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే మూవీ నుంచి మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు మోహన్ లాల్, శరత్ కుమార్ తదితర ప్రముఖుల ఫస్ట్ లుక్‌లను పంచుకున్న చిత్రబృందం తాజాగా స్టార్ బ్యూటీ కాజల్ అగర్వాల్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ శివుడి భార్య పార్వతి దేవిగా కనిపించబోతుంది. "ముల్లోకాలు ఏలే తల్లి ! భక్తుల్ని ఆదుకునే త్రిశక్తి ! శ్రీ కాళ హస్తిలో వెలసిన శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక !" అంటూ ఫస్ట్ లుక్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ సినిమాలో పరమశివుడి పాత్రలో అక్షయ్ కుమార్ నటిస్తుండగా.. పార్వతి పాత్రలో కాజల్ నటిస్తున్నట్లు వెల్లడించింది.




# డైలమాకు చెక్..

## అజిత్‌కుమార్ గుడ్ బ్యాడ్ అగ్లీ థియేటర్లలోకి వచ్చేది అప్పుడే

అభిమానులను ఊపిరాడకుండా చేసేందుకు బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టిన యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు కోలీవుడ్ స్టార్ యాక్టర్ అజిత్ కుమార్ ఈ స్టార్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి గుడ్ బ్యాడ్ అగ్లీ అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తున్నాడు. టాలీవుడ్ టాప్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తున్న ఈ మూవీ యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తోంది. ఈ చిత్రం పొంగళ్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుందని వార్తలు వచ్చినా.. రిలీజ్ విషయంలో డైలామా కొనసాగుతూనే ఉంది. ఫైనల్‌గా మేకర్స్ విడుదలపై క్లారిటీ ఇచ్చేశారు. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటిస్తూ కొత్త లుక్ ఒకటి షేర్ చేశారు. వేరే లెవల్ ఎంటర్‌టైన్‌మెంట్ కోసం డేట్ లాక్ చేశాం.. అంటూ లాంచ్ చేసిన పోస్టర్‌లో అజిత్ కుమార్ చేతిలో పిస్తోల్ పట్టుకొని సాల్ట్ పెప్పర్ స్టైలిష్ లుక్‌లో కనిపిస్తున్నాడు. ఈ చిత్రంలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. యోగిబాబు, రాహుల్ దేవ్, అర్జున్ దాస్, సునీల్, ప్రభు ఇతక కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అజిత్ కుమార్ దీంతోపాటు మగిజ్ తిరుమేని డైరెక్షన్‌లో విదాముయార్చి సినిమా కూడా చేస్తున్నాడు. అజిత్ సార్ నాకు ఈ జీవితకాల అవకాశాన్ని అందించినందుకు ధన్యవాదాలు. నా కల నెరవేరింది. చివరి రోజు షూటింగ్.. ఎంత అందమైన ప్రయాణం..లవ్ యూ సో మచ్ సార్ అంటూ అధిక్ రవిచంద్రన్ షేర్ చేసిన వీడియో, ఫొటో ఇప్పటికే నెట్టింట రౌండప్ చేస్తూ సినిమాపై హైప్ క్రియేట్ చేస్తున్నాయి




# ట్రోల్స్‌తో డిప్రెషన్‌లోకి వెళ్లిపోయాను

## మీనాక్షి చౌదరి షాకింగ్ కామెంట్స్

ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్న భామల్లో ఒకరు మీనాక్షి చౌదరి ఈ బ్యూటీ గతేడాది దళపతి విజయ్‌తో ది గోట్ సినిమాలో మెరిసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత లక్కీ భాస్కర్‌తో బ్లాక్ బస్టర్ హిట్టందుకుంది. అయితే ది గోట్ సినిమా ఈ బ్యూటీ మాత్రం ఆశించిన స్థాయిలో బ్రేక్ ఇవ్వలేకపోయింది. త్వరలోనే అనిల్ రావిపూడి దర్శకత్వంలో వెంకటేశ్ హీరోగా రాబోతున్న సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో ప్రేక్షకులకు హాయ్ చెప్పనుంది. ఈ సినిమా జనవరి 14న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషనల్ ఇంటర్వ్యూలో మీనాక్షి చౌదరి తన లైఫ్‌లో ఎదుర్కొన్న కష్టతరమైన విషయాన్ని ఒకటి షేర్ చేసుకుంది. విజయ్‌తో కలిసి నటించిన ది గోట్ సినిమా విడుదలయ్యాక నా నటనపై ఆన్‌లైన్‌లో చాలా ట్రోల్స్ వచ్చాయి. ఈ ట్రోల్స్‌తో వారంపాటు నేను డిప్రెషన్‌లోకి వెళ్లేలా చేశాయంటూ చెప్పుకొచ్చింది మీనాక్షి చౌదరి. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మీనాక్షి చౌదరి మరోవైపు జాతిరత్నాలు హీరో నవీన్ పొలిశెట్టితో కలిసి అనగనగా ఒక రాజు సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇటీవలే ఈ మూవీ నుంచి విడుదల చేసిన వెడ్డింగ్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.



# హాలీవుడ్ స్టైల్‌లో యశ్ బాస్..

## టాక్సిక్ ఫస్ట్ లుక్ లాంచ్ టైం ఫిక్స్

కేజీఎఫ్ ఫ్రాంఛైజీ తర్వాత కన్నడ స్టా్ర హీరో యశ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం టాక్సిక్ పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ గీతు మోహన్‌దాస్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ ట్యాగ్‌లైన్‌తో వస్తోంది. యశ్ 19వ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్‌పై వెంకట్ కే నారాయణ తెరకెక్కిస్తున్నారు. చాలా రోజుల తర్వాత ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్తను షేర్ చేశాడు యశ్. టాక్సిక్ ఫస్ట్ లుక్‌ను జనవరి 8న లాంచ్ చేస్తున్నట్టు ప్రకటించారు. వింటేజ్ టాక్సీ, రౌండప్ క్యాప్ పెట్టుకున్న యశ్ ప్రీ లుక్ ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. లేడీ సూపర్ స్టార్ నయనతార, బాలీవుడ్ నటి హ్యూమా ఖురేషి, తారా సుటారియా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. బ్రదర్-సిస్టర్ కథతో 1970స్ గోవా, కర్ణాటక బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా సాగనుందని ఇన్‌సైడ్ టాక్. కథానుగుణంగా బెంగళూరు, శ్రీలంకలో టాక్సిక్ షూటింగ్ కొనసాగించనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. కేజీఎఫ్ ఫ్రాంఛైజీ లాంటి గ్లోబల్ బ్లాక్ బస్టర్ ప్రాజెక్టు తర్వాత యశ్ కాంపౌండ్ నుంచి వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే నెలకొన్నాయి.

